# నేటిధాత్రి ®

నిష్పక్షపాతం వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



నేటిధాత్రి TELUGU DAILY

రిపోర్టర్లు కావలెను

గత "20 సంవత్సరముల" నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు

"ఆంధ్రప్రదేశ్" లోని అన్ని జిల్లాలకు

"స్టాఫ్ రిపోర్టర్లు" మరియు "మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999



శనివారం 10-08-2024 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 111 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేంద్రరావు

9063524196, 9908658888





▸▸ మోడీ, అమిత్ షా లంటే బండికి విపరీతమైన అభిమానం.

# మళ్ళీ బండినే రంగంలోకి దించండి

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



▸▸ బీజేపిలో అజాతశత్రువు బండి ఒక్కడే!

▸▸ తెలంగాణ బీజేపికి బండి ఊపిరి!

▸▸ తెలంగాణలో బీజేపి పుంజుకోవడంలో బండి పాత్ర కీలకం.

▸▸ జోడు పదవులైనా నిర్వహించగల సమర్ధుడు.

▸▸ అటు మంత్రిగా వుంటూనే, బీజేపి అధ్యక్ష పదవి కోరుతున్న అభిమానులు.

▸▸ బీజేపిలో నిత్యం ప్రజల్లో వుండే ఏకైక నాయకుడు.

▸▸ ఆ ప్రేమ అందరిలో కలిగించారు.

▸▸ బీజేపి బలం అనూహ్యంగా పెంచారు.

▸▸ బీఆర్ఎస్ ను ఒక దశలో ఉతికి ఆరేశారు.

▸▸ బీఆర్ఎస్‌పై తెలంగాణ ప్రజలలో వ్యతిరేకత పెంచారు.

▸▸ మూడేళ్లపాటు బీఆర్ఎస్‌పై నిరంతరం పోరాటం చేశారు.

▸▸ ఉప ఎన్నికలలో బీజేపిని గెలిపించి ఊపు తెచ్చారు.

▸▸ కాలం గతి తప్పినా బండి బీజేపిని దారిలో పెట్టారు.



▸▸ ఏక కాలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఎదుర్కొన్నాడు.

▸▸ పాదయాత్ర ద్వారా బీజేపిని ప్రజల్లోకి తీసుకెళ్లాడు.

▸▸ ప్రజా సంగ్రామ యాత్రతో అటు చైతన్యం తీసుకొచ్చాడు.

▸▸ ఇటు బీజేపిపై ప్రజల్లో అభిమానం పెంచాడు

▸▸ తెలంగాణలో మరింత బలమైన పునాదులకు మార్గం వేశాడు.

▸▸ కేంద్ర మంత్రిగా తెలంగాణ అభివృద్ధికి పాటు పడుతున్నాడు.

▸▸ తెలంగాణలో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.



హైదరాబాద్, నేటిధాత్రి :

తెలంగాణలోని బిజేపి సమాజం మొత్తం ఒక వ్యక్తి గురించి ఎదురుచూస్తోంది. అంతే కాదు తెలంగాణ ప్రజలు ఆ నాయకుడుంటే చాలు అనుకుంటున్న ఏకైక నాయకుడు బండి సంజయ్. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ ప్రజల్లో అంతగా అభిమానాన్ని పెంచుకున్నారు. ఏ పార్టీలోనైనా బండి సంజయ్ నాయకుడు వుంటే బాగుండు అన్నంతగా ఆయన తన నాయకత్వ పటిమను చూపించారు. 2019 ఎన్నికల దాకా ఆయన ఎవరో తెలంగాణ మొత్తం సమాజానికి పూర్తిగా తెలియదు. కాని కరీంనగర్ జిల్లా ప్రజలకు బాగా సుపరిచితుడు. బిజేపిలోని ముఖ్యమైన నాయకులుందరికీ తెలుసు. కాని 2018


పూర్తి వార్తా 8లో


## బీజేపి శ్రేణులు శనివారం ఎప్పుడు వస్తుందా! బండన్న ఎప్పుడు వస్తాడా! అని ఎదురుచూసేంత ప్రేమ సంపాదించుకున్నాడు.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY
శనివారం 10-08-2024 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 111 రూ॥ 6.00

# తీహార్ జైలులో అధ్వాన్నంగా పరిస్థితులు



## కవితకు బెయిల్ వస్తుందన్న ఆశతో ఉన్నాం
## కవిత 11 కిలోల బరువు తగ్గిందన్న కేటీఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
దిల్లీ మద్యం కేసులో ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందని.. అరవింద్ కేజ్రీవాల్, కవితకు కూడా వస్తుందని భావిస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఛార్జ్‌షీట్ వేశాక జైల్లో ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కవితకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. త్వరలోనే బెయిల్ వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. జైల్లో కవిత 11 కిలోల బరువు

5 లో

# తెలంగాణ..ఇక పై ఫ్యూచర్ స్టేట్

## అభివృద్ధికి చిరునామా అర్థంలో రేవంత్ వెల్లడి



**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఇకపై తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్ లైన్‌తో పిలుద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి ప్రతిష్మాత్మక ప్రాజెక్టులతో ఫ్యూచర్ స్టేట్‌కు తెలంగాణ పర్యాయ పదంగా నిలుస్తుందని చెప్పారు. అమెరికా





పర్యటనలో ఉన్న సీఎం.. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. టెక్ యూనికార్న్ సీఈవోలను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులను

5 లో



# ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

## ఉభయసభలు నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి . ఇక

5 లో



# మోడువారిన బతుకుల్లో మోదుగు పూల పరిమళాలు

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
ప్రపంచ ఆదివాసీ దినోత్సం సందర్భంగా ఆదివాసీ, గిరిజనులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. విధ్వంసపు దారుల నుంచి వికసిత తోవలు.. మోడువారిన బతుకుల్లో మోదుగు పూల పరిమళాలు గుభాలిస్తున్నాయని చెప్పారు. గిరిజనులు, ఆదివాసీల దశాబ్దాల డిమాండ్లను నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ఆదివాసీల మూడు డిమాండ్లయిన స్వయంపాలన, రిజర్వేషన్ల పెంపు, పోడు భూముల పట్టాలను కేసీఆర్ నిజం చేశారని తెలిపారు.
మావ నాటే మావ రాజ్.. మా తాండాలో మా రాజ్యం అనే ఆదివాసీల ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేస్తూ 2,471 గూడేలను, తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి ఆదివాసీ గిరిజనుల ఆకాంక్షలను నెరవేర్చారని చెప్పారు. విద్య, ఉద్యోగ రంగాల్లో ఆదివాసీ గిరిజనుల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు వారికి 10 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని వెల్లడించారు. జల్.. జంగల్.. జమీన్ అన్న కొమురం భీమ్ నినాదాన్ని కేసీఆర్ నిజం చేశారన్నారు.




# ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

- కాళేశ్వరంలో ప్రజల సొమ్ము లూటీ
- సీతారామ ప్రాజెక్టులోనూ 8వేల కోట్లు కాజేశారు
- ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన పొంగులేటి

**ఖమ్మం, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి

5 లో



5 లో

# నీట్-పీజీ పరీక్షను వాయిదా కుదరదు

## వాయిదా పిటిషన్లను తిరస్కరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ పరీక్షను వాయిదా వేసి విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమని వ్యాఖ్యానించింది. దేశంలో వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరేందుకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఈ తీర్పుతో షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఆదివారం ఈ పరీక్ష జరగనుంది. గత ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను

# సుంకిశాల ప్రాజెక్టుపై అసత్య ప్రచారం



- రిటైనింగ్ వాల్ కూలినా ఎందుకు దాచి పెట్టారు
- సుంకిశాలతో నగర నీటి అవసరాలు తీర్చాం
- నగర నీటికోసం చంద్రబాబు, వైఎస్ కృషి చేశారు
- సుంకిశాల ఘటనకు సిఎం రేవంత్‌దే బాధ్యత
- మంచి జరిగితే వారి ఖాతాలో..లేకపోతే మా ఖాతాలోనా?
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సుంకిశాల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో

5 లో



# సుంకిశాలకు పూర్తి బాధ్యత కేటీఆర్‌దే

- ఆదరాబాదరగా నాసిరకం నిర్మాణాలు
- కాళేశ్వరం, సుంకిశాలకు తండ్రీకొడుకులదే బాధ్యత
- కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
సుంకిశాల దుర్ఘటనకు కెసిఆర్ ప్రభుత్వానిదే బాధ్యతని కాంగ్రెస్ ఎంపీ మల్లురవి ఆరోపించారు. చేసిందంతా చేసి ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు భారీగా చేరి రిటైనింగ్ వాల్ కూలిపోయిందని అన్నారు. నాసిరకంగా ప్రాజెక్టులు కట్టడం వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని చెప్పారు. కేటీఆర్ ఇష్టారీతిన తమ ప్రభుత్వంపై

5 లో

# పాల బిల్లులు చెల్లించాలంటూ రైతుల ఆందోళన



5 లో

## జాతీయ రహదారిపై పాల డబ్బాలతో రాస్తారోకో

**జనగామ, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రభుత్వంపై పాడి రైతులు కన్నెర్ర చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆందోళన బాటపట్టారు. పాల బిల్లులు చెల్లించడం లేదంటూ జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ బస్టాండ్ వద్ద

# న్యాయవాదుల సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తాం



5 లో

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ, నేటిధాత్రి :**
న్యాయవాద దంపతులపై పోలీసులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. న్యాయవాదుల నిరసన దీక్షకు మద్దతు తెలుపుతున్నామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జనగామలో న్యాయవాదుల



# ప్రజావాణికి 502 దరఖాస్తులు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 502

5 లో

# నగరంలో డిజిటల్ సర్వే

- చాపకింది నీరులా వివరాల సేకరణ
- సమగ్రతకోసమే అంటున్న ఆమ్రపాలి
- అయినా ప్రజల్లో తొలగని అనుమానాలు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్‌లో ఇప్పుడు ఇంటింటి సర్వే జరగబోతోంది. గతంలో టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇంటింటి సర్వే జరిపింది. దాని వల్ల ఒనగూరిన ప్రయోజనాలేంటో తెలియదు. దాని వివరాలు కూడా బయట పెట్టలేదు. తాజాగా నగరంలో కొత్తగా చేపట్టే సర్వే దేనికి ఉద్దేశించిందో కూడా చెప్పడం లేదు. అయితే

5 లో

# మరో రెండు రోజులు వర్షాలు

## ఈ జిల్లాలకు వర్ష సూచన.. ఎల్లో అలెర్ట్ జారీ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ పలు జిల్లాల్లో శుక్రవారం నుంచి ఆదివారం వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. జార?ండ్, పరిసర ప్రాంతాలను ఆనుకొని ఉత్తర ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం పశ్చిమ



5 లో

# ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి . ఇక ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా నీట్ లీకేజీ వ్యవహారం, రైల్వే భద్రత తదితర అంశాలు ఉభయ సభలను కుదిపేశాయి.
పార్లమెంట్ సమావేశాలు గత నెల 22 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలి రోజు 2023-24 ఆర్థికసర్వేను ఆర్థిక మంత్రి లోక్ సభలో ప్రవేశపెట్టారు. 'భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటూ భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు పటిష్టంగా ఉంది' అని ఈ ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. ఆ తర్వాత 23వ తేదీన 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్డీయే కూటమి ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్‌పై ఉభయ సభల్లో వాడీవేడిగా చర్చ కొనసాగింది. చర్చ అనంతరం కేంద్ర బడ్జెట్‌కు సభ ఆమోదం తెలిపింది. ఇక ఈ సమావేశాలు ఆగస్టు 12వ తేదీ వరకూ కొనసాగుతాయని ప్రభుత్వం ముందే ప్రకటించినప్పటికీ ఉభయ సభలు ముందుగానే నిరవధికంగా వాయిదా పడ్డాయి.

# మరో రెండు రోజులు వర్షాలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ పలు జిల్లాల్లో శుక్రవారం నుంచి ఆదివారం వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. జార?ండ్, పరిసర ప్రాంతాలను ఆనుకొని ఉత్తర ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం పశ్చిమ జార?ండ్ పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి.. ఎత్తుకు వెళ్లే కొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది. అలాగే, సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వద్ద ఉత్తర-దక్షిణ ద్రోణి రాయలసీమ నుంచి ఇంటీరియర్ తమిళనాడు గుండా కొమోరిన్ ప్రాంతం వరకు ఉందని పేర్కొంది.
ఇక శుక్రవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. అలాగే, శనివారం నుంచి ఆదివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే సూచనలున్నాయని పేర్కొంది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. మంచిర్యాల, జయశంకర్, మహబూబాబాద్, ములుగు, సిద్దిపేటతో పాటు పలు జిల్లాలు, హైదరాబాద్ నగర పరిధిలోని పలుచోట్ల వర్షాపాతం నమోదైంది.

# తెలంగాణ..ఇక పై ఫ్యూచర్ స్టేట్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఇకపై తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్ లైన్‌తో పిలుద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో ఫ్యూచర్ స్టేట్‌కు తెలంగాణ పర్యాయ పదంగా నిలుస్తుందని చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం.. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. టెక్ యూనికార్న్ సీఈవోలను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులను తెలంగాణకు ఆహ్వానించారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందామని సీఎం పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త బ్రాండ్ తీసుకొచ్చారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త నినాదాన్ని వీలైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇకపై రాష్ట్రానికి ఇదే ట్యాగ్‌లైన్‌గా నిలవనుందన్నారు.తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ముందడుగు వేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసురావడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన...తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అందరూ త్వరగా గుర్తుంచుకునేలా ట్యాగ్‌లైన్ సూచించారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..దిఫ్యూచర్ స్టేట్ గా పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నాల్గో నగరంలో నిర్మిస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో లాంటి ప్రాజెక్ట్‌లతో తెలంగాణ రాష్ట్రం భవిష్యత్ పూర్తిగా మారనుందన్న ఆయన...అందుకే దీన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా నామకరణం చేశామన్నారు. మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్‌ను మరింత విస్తరిస్తున్నామని...కొత్తగా మరో మహానగరమే నిర్మిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.... పెట్టుబడులు పెట్టేందుకు తరలిరావాని కోరారు. అమెరికాలో ఏ నగరానికి ఆనగరం ప్రత్యేకమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ప్రతి రాష్ట్రానికి దాని గుర్తింపు తెలియజేసేలా ఓ సరికొత్త ట్యాగ్‌లైన్ ఉండడాన్ని సీఎం రేవంత్ గమనించారు. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ నినాదం కాగా... టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని తెలుసుకున్నారు. అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే ట్యాగ్‌లైన్ ఉండడాన్ని గమనించారు. ఇదంతా ఎందుకు అని అక్కడి వారిని సంప్రదించగా....ఇదే తమ బ్రాండ్ నినాదమని చెప్పారు. ప్రజలకు బాగా గుర్తుండిపోవాలన్నా...నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్‌లైన్స్ పెట్టుకుంటారని తెలిసింది. అక్కడి ప్రజలకు ఎక్కువ ఆ రాష్ట్రం పేరు కన్నా...ట్యాగ్‌లైన్లే గుర్తుంటాయని చెప్పారు. దీంతో అప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ...ది ఫ్యూచర్ స్టేట్ అంటూ నామకరణం చేశారు.ఇకపై రాష్ట్రాన్ని అందరూ ఇలాగే పిలవాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్టేట్‌లో పెట్టుబడులు పెడితే మీ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రానున్నది అంతా ఏఐ టెక్నాలజీ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఆ తరహా పరిశ్రమలను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ స్వర్గధామమని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ వచ్చి అక్కడి పరిస్థితులను చూసి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందన్నారు.

# ప్రజావాణికి 502 దరఖాస్తులు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 502 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 112 , మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించి 71 పౌరసరఫరాల శాఖకు సంబంధించి 69 , పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 42 , మున్సిపల్ శాఖకు సంబంధించి 35 ఇతర శాఖలకు సంబంధించి 173 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

**ఖమ్మం, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమారు ఆరోపించారు. కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూటీ చేశారని ఆరోపణలు చేశారు. శుక్రవారం నాడు ఏన్కూర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
సీతారామతో లక్షా 35 వేల ఎకరాలు వైరా, లంకా సాగర్ ప్రాజెక్ట్‌లు మైనర్ ఇరిగేషన్‌లో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉన్నా అధిగమిస్తామని అన్నారు. లక్షా 75 వేల ఎకరాలు సాగులోకి మొదటి విడతలో తీసుకురాబోతున్నామని చెప్పారు. రైతుల రుణమాఫీ చేశామని తెలిపారు. రూ.లక్షా 50 వేల నుంచి 2లక్షల వరకు బ్యాంకులో రుణం ఉన్న అన్నదాతలకు మాఫీ చేస్తామని, రూ.31వేల కోట్లు రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని.. అయినా రైతుల ప్రభుత్వం కాబట్టి రుణమాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణాలు దాటిన రైతులు నగదు చెల్లించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని అన్నారు. మొదటి విడతగా 4లక్షల ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. హెల్త్ కార్డు... తెల్లరేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామని ప్రకటించారు.
ధరణీ అనే భూతంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మోక్షం కల్పిస్తామని తెలిపారు. అద్భుతమైన రెవెన్యూ చట్టం తీసుకుని రాబోతున్నామని స్పష్టం చేశారు. 80 వేలు పుస్తకాలు చదివిన దొరవారు సూచనలు చేస్తే పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరి కలను నెరవేరుస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూమి, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# సుంకిశాల ప్రాజెక్టుపై అసత్య ప్రచారం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సుంకిశాల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టు ప్రారంభించా మని చెప్పారు. ప్రాజెక్టుకు పునరుజ్జీవం తెచ్చిందే భారాస ప్రభుత్వమని పేర్కొన్నారు. నాగార్జునసాగర్‌లో డెడ్‌స్టోరేజ్ ఉన్నా హైదరాబాద్‌కు నీటి కొరత రాకూడదనే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సాగు, తాగునీటి కోసం ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కృష్ణా నదికి నాలుగేళ్లు నీరు రాకపోయినా సుంకిశాల ప్రాజెక్టుతో నీటి ఇబ్బందులు రావు. బెంగళూరు, దిల్లీ, చెన్నైలో నీటి ట్యాంకర్ల కోసం ప్రజలు పోరాడుతున్నారు. హైదరాబాద్‌లో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి లేదు. నగరంలో 50 ఏళ్ల తాగునీటి అవసరాలకు సరిపడేలా ప్రణాళికలు చేశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సుంకిశాల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల హైదరాబాద్‌కు తీరని నష్టం. సుంకిశాల ప్రమాదం జరిగినప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ ఘటన గురించి సభలో ఎందుకు ప్రకటన చేయలేదని అన్నారు. కావాలనే దీనిని దాచి పెట్టారని మండిపడ్డారు. విపత్తు జరిగిన విషయం ప్రభుత్వానికి తెలియదా? తెలిసి కూడా నొక్కి పెట్టారా? వద్దని వారించినా ఒత్తిడితో గేట్లు బిగించారని ఇంజినీర్లు చెబుతున్నారు. హడావుడి పనులతోనే సుంకిశాల ప్రమాదం జరిగింది. ఇంజినీర్ల పర్యవేక్షణ, పురపాలక శాఖ అజమాయిషీ లేకుండా పనులు చేపట్టారు. సుంకిశాల ఘటనకు ముఖ్యమంత్రిదే బాధ్యత అని ఆరోపించారు. మంచి అయితే వారి ఖాతా, చెడు అయితే మా ఖాతాలో వేస్తున్నారు. కాంగ్రెస్ నేతలకు పాలన చేతకాదు. సుంకిశాలను భారాస బృందం సందర్శిస్తుంది. విశ్రాంత ఇంజినీర్లను కూడా సుంకిశాలకు తీసుకెళ్తాం. కాంగ్రెస్ నేతల చిల్లర ప్రచారానికి ప్రకృతే సమాధానం చెబుతుందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్ నగర త్రాగునీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టును నిర్మించారని తెలిపారు. నల్గొండ రైతులు సాగునీటి అవసరాలు తీరకుండా హైదరాబాద్ నగరానికి సుంకిశాల నీళ్లను ఎట్లా తీసుకువెళ్తారని ఆందోళన చేశారన్నారు. రైతులను ఒప్పించి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 90 మిలియన్ గ్యాలన్ల నీళ్లను సుంకిశాల నుంచి నీళ్లను హైదరాబాద్ నగరానికి ఇచ్చారని గుర్తుచేశారు. వైఎస్ హయాంలో 108 మిలియన్ గ్యాలన్ల నీటిని హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల కోసం ఇచ్చారన్నారు. కేసీఆర్ వచ్చాక కాళేశ్వరం, సీతారామ లాంటి ప్రాజెక్టులు కట్టి రైతుల్లో సాగునీటికి ఢోకా లేకుండా చేశారని తెలిపారు. కేసీఆర్ సుంకిశాల విషయంలో నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజీ ఉన్నా హైదరాబాద్ నగరానికి త్రాగు నీళ్లను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. తాము సుంకిశాలకు వెళ్లి నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చడానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. సుంకిశాల నుంచి మూడు పైప్ లైన్ల ద్వారా నీళ్లను ఎత్తిపోసి హైదరాబాద్ నగరానికి నీళ్లను తీసుకువచ్చామన్నారు. ఎల్లంపల్లి నుంచి గోదావరి నీళ్లు, సుంకిశాల నుంచి క్రిష్ణా నీళ్లు, మల్లన్న సాగర్ నుంచి నీళ్లను హైదరాబాద్ నగరానికి తేవడమే లక్ష్యంగా కేసీఆర్ పని చేశారని చెప్పుకొచ్చారు. ఢిల్లీలో నీటి కోసం యుద్ధాలను చూస్తున్నామని... కానీ హైదరాబాద్ నగరానికి అలాంటి పరిస్థితి రాలేదన్నారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు కేసీఆర్ హైదరాబాద్ నగరానికి నీళ్లను తేవడంలో కృషి చేశారన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సీతారామను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టినట్లు భట్టి విక్రమార్క గొప్పలు చెప్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం దిగిపోయాక ప్రభుత్వం సుంకిశాలను పట్టించుకోలేదని... అయితే హైదరాబాద్ నగరంలో త్రాగునీటికి ఇబ్బందులు వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వానికి సుంకిశాల గుర్తుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖ పాలన పడకేసిందన్నారు. సుంకిశాల రిటైనింగ్ గోడ కూలిన రోజు ఆగస్టు 2న అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని.. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం స్టేట్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయం వచ్చిందా? లేదా? అనేది స్పష్టం చేయాలని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి రాకపోతే అంతకంటే సిగ్గుచేటు లేదని విమర్శించారు. ప్రభుత్వానికి తెలిసినా వారం రోజులు దాచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హడావిడిగా ప్రభుత్వం గేట్లు అమర్చడం వలన ప్రమాదం జరిగిందన్నారు. కూలీలు షిఫ్ట్ మారే సమయంలో రిటైనింగ్ వా ల్ కూలడంతో ప్రమాదం తప్పిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖను తన వద్ద పెట్టుకుని పాలన గాలికి వదిలేశారని వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు మేడిగడ్డలో ప్రమాదం జరిగితే.. ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది కాబట్టి అధికారులు, ఏజెన్సీ వెంటనే స్పందించారని తెలిపారు. సుంకిశాల ప్రమాదం జరిగినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఏ ఏజెన్సీకి అయితే సుంకిశాల ప్రాజెక్టు అప్పగించిందో ఆ ఏజెన్సీని వెంటనే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పటి వరకు తెలియకపోతే పరిపాలన మీద పట్టు ఉన్నట్లా...? అని నిలదీశారు. బిఆర్ఎస్ పార్టీపైన చిల్లర దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంచి జరిగితే వాళ్ళ ఖాతాలో చెడు జరిగితే బీఆర్ఎస్ ఖాతాలో వేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని విమర్శలు గుప్పించారు. ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెడుతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డలో ప్రమాదం జరిగితే వెంటనే ఎన్.డి.ఎస్.ఏ వస్తుంది. మరి సుంకిశాలకు ఎందుకు ఎన్.డి.ఎస్.ఏ రాదా అన్నారు. బీజేపీ,కాంగ్రెస్ ఒక్కటే అని తాము అనకూడదా...? సుంకిశాల ప్రమాదంపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భట్టి విక్రమార్క ఆలోచనా విధానం లోపభూయిష్టంగా ఉందన్నారు. సుంకిశాల ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రభుత్వానికి తెలుసా అని అడిగారు. నిన్న హైదరాబాద్ నగరంలో మర్డర్ జరిగిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయన్నారు. మేడిగడ్డపై ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందని, మేడిగడ్డ వద్ద పంపింగ్‌కు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. అన్నపూర్ణ, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లోకి నీళ్లు వచ్చేది కాళేశ్వరం నుండి కాదా అని అన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు రావద్దని ప్రభుత్వం భావిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి అసమర్థత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సోషల్ మీడియాలో వచ్చాక తమపైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

# నీట్-పీజీ పరీక్షను వాయిదా కుదరదు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ పరీక్షను వాయిదా వేసి విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమని వ్యాఖ్యానించింది. దేశంలో వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరేందుకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఈ తీర్పుతో షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఆదివారం ఈ పరీక్ష జరగనుంది. గత ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోంది. ఇప్పటివరకు పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే, నీట్-యూజీ 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం కావడంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా 185 నగరాల్లో ఆగస్టు 11న కంప్యూటర్ ఆధారిత విధానంలో రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

# న్యాయవాదుల సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తాం


**జనగామ, నేటిధాత్రి :**
న్యాయవాద దంపతులపై పోలీసులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. న్యాయవాదుల నిరసన దీక్షకు మద్దతు తెలుపుతున్నామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జనగామలో న్యాయవాదుల దీక్ష శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..లాయర్స్‌పై దాడికి పాల్పడిన పోలీసులను బదిలీ చేయడం కాదు, ఉద్యోగాల నుంచి తొలగిం చాలని డిమాండ్ చేశారు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన పోలీసులు లంచాలకు మరిగి ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. ఒక ఎమ్మెల్యేగా ఉన్న తనపైనే నాలుగు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారంటే సామాన్య ప్రజలను ఇంకెం తగా వేధిస్తున్నారో తెలుస్తుందన్నారు. దొంగలను, దోపిడీదారులను పట్టుకోమని పోలీసులను పెడితే, పోలీసు లే దొంగలుగా మారి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని విమర్శించారు. న్యాయవాదుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావిస్తానని అడ్వకేట్లకు హామీ ఇచ్చారు. కాగా, జనగామలో న్యాయవాద దంపతులపై పోలీ సుల దాడి ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. జనగామ ఇన్‌స్పెక్టర్ ఎల్. రఘుపతి రెడ్డి, ఎస్ఐ పీ. తిరుపతిని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ చేశారు.

# నగరంలో డిజిటల్ సర్వే

**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్‌లో ఇప్పుడు ఇంటింటి సర్వే జరగబోతోంది. గతంలో టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇంటింటి సర్వే జరిపింది. దాని వల్ల ఒనగూరిన ప్రయోజనాలేంటో తెలియదు. దాని వివరాలు కూడా బయట పెట్టలేదు. తాజాగా నగరంలో కొత్తగా చేపట్టే సర్వే దేనికి ఉద్దేశించిందో కూడా చెప్పడం లేదు. అయితే డిజిటల నంబర్లు కేటాయిస్తామని అంటున్నా..ఆస్తి మదింపునకే అన్న విమర్శలు కూడా ఉన్నాయి. సర్వేపై ఎలాంటి అపోహలు అసవరం లేదని కమిషన్ ఆమ్రపాలి స్పష్టం చేశారు. జీఐఎస్ సర్వేతో ఇంటింటికీ ఓ డిజిటల్ అడ్రెస్ ఐడీ ఇస్తారని దాని ఆధారంగానే ఇకపై సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ ఐడీని ప్రతి ఇంటికి అతికిస్తారని తెలిపారు. సర్టిఫికేట్లు ఇతర డాక్యుమెంట్లు ఈ ఐడీ ఆధారంగానే నేరుగా ఇంటికి వచ్చే వెసులుబాటు ఉందన్నారు. అత్యవసర సేవలు కూడా వేగంగా అందుకోవచ్చని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల్లో జరిగే అలసత్వాన్ని కట్టడి చేయొచ్చని అంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజలకు మెరుగైనా సేవలు అందించేందుకు జీఐఎస్ సర్వే నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సేవల్లో జవాబుదారీతనం పెంచేందుకు ఈ సర్వే ఉపయోపడుతుందని అన్నారు. సర్వే చేస్తున్నారని తెలిసి ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగించే ప్రయత్నం చేశారు. సర్వే అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, యుటిలిటీస్ జియో ఫెన్సింగ్ అవుతాయన్నారు. సర్వే కోసం ఇంటికి వచ్చే సిబ్బంది వ్యక్తిగత సమాచారం అడగబోరని ఆమ్రపాలి అన్నారు. ఆధార్, పాన్ కార్డ్ వివరాలు తెలుసుకోరని పేర్కొన్నారు. సర్వే చేసే సిబ్బంది ఆ ప్రాంతంలో ఉన్న భవనాలు సొంత భవనాలా, ప్రభుత్వ భవనాలా, వాణిజ్య భవనాలా, అపార్ట్మెంటా, గ్రూప్ హౌసింగ్, లేకా ప్రార్థనా మందిరమా, ఖాళీ స్థలాలు ఎవరిది అనేది తెలుసుకో నున్నారు. భవనం లేదా ప్లాట్ ఫొటోలు. భవనానికి పేరుంటే పేరు, ఇంటిముందు రోడ్డు వెడల్పు, ప్లింత్ ఏరియా, ఎన్ని అంతస్తులు, ఎన్ని ప్లాట్స్, ఎన్ని లిఫ్టులు, పార్కింగ్ ఏరియా ఎంత, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల వివరాలు సేకరిస్తారని తెలుస్తోంది. ఈ సర్వే కాస్ట్ రూ. 22 కోట్లుగా చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 158 కిలోమీటర్ల మేర డ్రోన్ సర్వే పూర్తయినట్టు తెలిపారు. 1,14,020 ఇళ్ల డిజిటలైజేషన్ జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదర్ నగర్, మియాపూర్, చందానగర్, కేపీహెచ్ బీకాలనీ, ఉప్పల్, హయత్‌నగర్‌లో సర్వే నడుస్తోందన్నారు. విద్యుత్, నల్లా బిల్లులు ఇవ్వాల వద్దా అనేది ఎవరి వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా రాష్ట్రాలు, నగరాల్లో ఈ సర్వే చేపట్టారని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇలాంటి సర్వే విజయవంతంగా పూర్తి అయిందన్నారు. జీఐఎస్ సర్వే ఇప్పటి వరకు హైదరాబాద్‌లో జరగలేదని అలా జరిగితే స్టార్టప్ కంపెనీలు వచ్చేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. శాటిలైట్, డ్రోన్, ఇంటింటి పర్యటనతో తీసుకున్న వివరాల ఆధారంగా జరిగే మ్యాపింగ్‌తో జరిగే ప్రయోజనాలు భవిష్యత్‌లో ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. కబ్జా అనే మాట లేకుండా చేయొచ్చని తెలిపారు. చెత్త సేకరించే వాళ్లు తమ ఇంటికే కొన్నిసార్లు రావడం లేదని దాని వల్ల ఇబ్బంది పడుతున్నామని పలువురుఅన్నట్లు ఆమ్రపాలి ఉదాహరిస్తూ... ఇక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు కూడా ఉన్నాయని... ఇకపై చెత్త సేకరించిన ఇంటి నెంబర్ ఫోన్లో అప్‌లోడ్ చేస్తే ఆ ఇంటి నుంచి చెత్త తీసుకున్నట్టు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ అవుతుందని తెలిపారు. అలా హైదరాబాద్‌లో ఎన్ని ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నారు. ఎంత సిబ్బంది కావాల్సి ఉంటుందనే తెలుస్తుందన్నారు. ఈ సర్వేపై ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని కేవలం భవనాల వివరాలు, పీటీఐఎన్ వివరాలు మాత్రమే తెలుసుకుంటారని పేర్కొన్నారు. అంతకు మించిన వివరాలు అడగబోరని అన్నారు. ప్రజలు చెప్పే వివరాలు జీహెచ్ఎంసీకి మాత్రమే తెలుస్తాయని వేరే వ్యక్తులకు తెలిసే ఛాన్స్ లేదన్నారు. గోప్యత పాటిస్తామని వివరించారు. పొరపాటున తప్పుడు సమాచారం ఇచ్చినా తర్వాత సరిచేసుకునే వీలు కూడా ఇస్తామన్నారు. ఓనర్‌షిప్ వివరాలు పట్టించుకోబోమని తెలిపారు.

# పాల బిల్లులు చెల్లించాలంటూ రైతుల ఆందోళన

**జనగామ, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రభుత్వంపై పాడి రైతులు కన్నెర్ర చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆందోళన బాటపట్టారు. పాల బిల్లులు చెల్లించడం లేదంటూ జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై పాల డబ్బాలతో పాడి రైతులు రాస్తారోకో నిర్వహించారు. రైతుల ధర్నాతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్ బిల్లుల కోసం పలుమార్లు ఎమ్మెల్యేలను, మంత్రులను కలిసినా ఫలితం లేదన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి రెండుసార్లు తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. తమ గురించి ప్రజా ప్రతినిధులు ఎవరూ పట్టించుకోవడం లేదని, సమస్యలు పరిష్కరించుకుండా ప్రజాప్రతినిధులు తమ గొప్పలను ప్రదర్శించేందుకు రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మా బతుకు దెరువు పాడి అని, పాడితోనే బతుకులీదుస్తున్నామని, పాలబిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం తమను రోడ్డు పాలు చేసిందని తీవ్రంగా మండిపడ్డారు. బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ధర్నా విషయం తెలుసుకున్న పోలీసులు



వెంటనే అక్కడకు చేరుకొని రైతులతో మాట్లాడి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

# సుంకిశాలకు పూర్తి బాధ్యత కేటీఆర్‌దే

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
సుంకిశాల దుర్ఘటనకు కెసిఆర్ ప్రభుత్వానిదే బాధ్యతని కాంగ్రెస్ ఎంపీ మల్లురవి ఆరోపించారు. చేసిందంతా చేసి ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని మండిపడ్డారు.ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు భారీగా చేరి రిటైనింగ్ వాల్ కూలిపోయిందని అన్నారు. నాసిరకంగా ప్రాజెక్టులు కట్టడం వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని చెప్పారు. కేటీఆర్ ఇష్టారీతిన తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో ఏంచేసినాఅడిగేవారు లేరన్నట్లు వ్యవహరించిన కేటీఆర్ సుంకిశాల దగ్గర పనులు మొదలుపెట్టారని చెప్పారు. కాళేశ్వరం కేసీఆర్, సుంకిశాల విషయంలో కేటీఆర్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2021లో సుంకిశాల దగ్గర కెటిఆర్ శంకుస్థాపన చేశారని కాంగ్రెస్ ఎంపీ మల్లురవి తెలిపారు. మేఘ ఇంజినీరింగ్ వర్క్స్ కి నిర్మాణ పనులు దక్కాయని చెప్పారు. దీనికి కర్త,కర్మ, క్రియా మొత్తం కేటీఆరే బాధ్యత అని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీ వేదికగా మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ... 2021లో పనులు మొదలుపెట్టి, 2023 కి పనులు పూర్తి చేశారని.. కొంతమేర శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు, పనులు, నిర్మాణ వ్యయం పెంపువంటి అంశాలు అన్ని జరిగాయని గుర్తుచేశారు. రూ.1400 కోట్లతో మొదలుపెట్టి రూ. 2వేల కోట్లకు పెంచింది కేసీఆర్ ప్రభుత్వమేనని తేల్చిచెప్పారు. కేటీఆర్ మాటలు రాజకీయాల్లో విలువ లేకుండా చేస్తున్నాయని అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ కోసం పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు విదేశాలకు వెళ్లలేదని ప్రశ్నించారు. కేటీఆర్ మీద నమ్మకం లేకే దావోస్ నుంచి పెట్టుబడులు రాలేదని విమర్శించారు. కేసీఆర్ వెళ్లలేదు కాబట్టే పెట్టుబడిదారులకు నమ్మకం కలగలేదని తేల్చిచెప్పారు. పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకే సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి, అధికారులు అందరూ అమెరికా వెళ్లారని స్పష్టం చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులు అవాకులు చెవాకులు మాట్లాడటం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, రేవంత్ రెడ్డి సీఎం కాకముందు నుంచే అమెరికాలో ఉన్నారని.. చాలా ప్రాజెక్టుల్లో భాగం అయ్యారని గుర్తుచేశారు.నిర్ణీత సమయంలో ప్రాజెక్టులు ప్రారంభం కాకపోతే అప్పుడు అడగాలి, కానీ బీఆర్ఎస్ నేతలు వ్యక్తిగతంగా అప్రదిష్టపలు చేయాలని చూస్తున్నారని ఏకిపారేశారు. తెలంగాణ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యం తో బీఆర్ఎస్ వ్యవహరించడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీతో కుమ్మక్కై గులాబీ పార్టీ ఓట్లను బీజేపీకి ఓటు వేయించారని ఆరోపించారు. 8 మంది బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల డిపాజిట్లు పోయాయని గుర్తుచేశారు. కేసీఆర్ పార్టీకి నష్టం వచ్చిన కమలం పార్టీని బతికించేలా పనిచేయలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకే బీజేపీతో కలిసి పనిచేశారని విమర్శించారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పార్టీగా గులాబీ నేతలు వ్యవహరించడం లేదని, తిట్టడం, బద్నాం చేయడంతోనే కేసీఆర్ పార్టీ నేతలు సరిపెట్టుకుంటున్నారని మండిపడ్డారు. సుంకాశీలలో జరిగిన నష్టాన్ని ఆ కాంట్రాక్టర్‌తోనే భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పైసా కూడా వృథా ఖర్చు చేయరాదని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.

# తీహార్ జైలులో అధ్వాన్నంగా పరిస్థితులు

## కవితకు బెయిల్ వస్తుందన్న ఆశతో ఉన్నాం
## కవిత 11 కిలోల బరువు తగ్గిందన్న కెటిఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
దిల్లీ మద్యం కేసులో ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందని.. అరవింద్ కేజ్రీవాల్, కవితకు కూడా వస్తుందని భావిస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఛార్జ్‌షీట్ వేశాక జైల్లో ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కవితకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. త్వరలోనే బెయిల్ వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. జైల్లో కవిత 11 కిలోల బరువు తగ్గారని.. బీపీ, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ తెలిపారు.
ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత అరెస్టయి తీహార్ జైలులో ఉన్నారు. కవితను బయటకు తీసుకొచ్చేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఎలాంటి సానుకూల ఫలితం రాలేదు. తీహార్ జైలులో ఉన్న కవితతో మరోసారి భేటీ అయ్యారు కేటీఆర్. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చేస్తూ కవితకు వచ్చేవారం బెయిల్ వచ్చే అవకాశం ఉందన్నారు. కవిత జైల్లో చాలా ఇబ్బందులు పడుతుందన్న కేటీఆర్.... ఇప్పటికి 11 కిలోల బరువు తగ్గిందన్నారు. లిక్కర్ కేసులో అరెస్టైన అయిన బీపీతో బాధపడుతుందని... రోజుకు రెండు బీపీ టాబ్లెట్లు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 11 వేలమంది ఖైదీల సామర్థ్యం ఉన్న జైలులో 30 వేలమంది ఖైదీలున్నారు. జైలు పరిశుభ్రంగా లేదు. జైలుకు వెళ్లి వచ్చిన వాళ్ళు భవిష్యత్‌లో పెద్ద లీడర్లు అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. దేశంలో రాజకీయకోణంలో కొట్లాడేవారికి ఇలాంటివి తప్పవు అంటూ... బెయిల్ కోసం మరోసారి అప్పీలు చేశామన్నారు. ఇదే కేసులో అరెస్టైన సిసోడియా బెయిల్ అంశంపై స్పందిస్తూ.. ఆయనకు బెయిల్ వచ్చింది కాబట్టి మిగతా వాళ్లకు కూడా వస్తుందని భావిస్తున్నామన్నారు.







# యాంకర్ సుమకు రియల్ ఎస్టేట్ కష్టాలు..?

టాలీవుడ్ బుల్లితెరపై టాప్ యాంకర్ ఎవరు అంటే.. సుమ కనకాల అని ఠక్కున చెప్పేస్తారు ఎవరైనా.. ఆమె మాటలో చమత్కారం, స్పాంటేనియస్ అందర్నీ ఆకట్టుకుంటాయి. ఎలాంటి ఫంక్షన్‌నైనా తన ప్రతిభతో రక్తికట్టిస్తుంది. కేవలం సుమ కనకాల యాంకరింగ్ కోసమే.. ఆమె డేట్ కుదరటం కోసమే ప్రీరిలీజ్ ఫంక్షన్‌లు కూడా వాయిదా వేస్తారంటే ఎటువంటి అతిశయోక్తి లేదు. అందుకే సుమకు వున్న పాపులారిటీని బేస్ చేసుకుని పలు వాణిజ్య ప్రకటనల్లో నటించే అవకాశాలు కూడా ఆమెను వరించాయి. ఇప్పటికే ఆమె ఎన్నో యాడ్స్‌లో నటించారు. అయితే తాజాగా ఆమె నటించిన ఓ వాణిజ్య ప్రకటనే ఆమెను చిక్కుల్లో పడేసింది. ఇటీవల ఆమె నటించిన ఓ రియల్ఎస్టేట్ యాడ్ చూసి అందులో పెట్టుబడులు పెట్టి నష్టపోయామని బాధితులు ఆందోళన చేపట్టారు. ఆమెను యాడ్‌లో చూస్తే ఆ సంస్థలో ఫ్లాట్స్ కొన్నామని సదరు బాధితులు ఆరోపిస్తున్నారు. అంతే కాదు సదరు రియల్ఎస్టేట్ సంస్థ బోర్డ్ తిప్పేయడంతో బాధితులు సుమకు లీగల్ నోటిసులు పంపారు. ఈ వివాదంపై సుమ కనకాల తన ఇన్‌స్టా ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. నేను 2016 నుండి 2018 వరకే అగ్రిమెంట్ చేసుకున్న యాడ్‌ను ఇప్పుడు వైరల్ చేసి నాకు నష్టం కలిగిస్తున్నారు. గడువు పూర్తయిన తరువాత కూడా నా పర్మిషన్ లేకుండా నా యాడ్‌ను సోషల్‌మీడియాలో పెడుతున్నారు. అందుకే ఆ సంస్థకు లీగల్ నోటిసులు కూడా పంపాను. అంతేకాదు ప్రజలు కూడా అధికారిక న్యూస్ ఛానెల్స్‌లో ప్రసారమయ్యే యాడ్స్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. ఎప్పుడూ నాకు ప్రేమను పంచే అందరికి థ్యాంక్స్ అంటూ తన ఇన్‌స్టా ఖాతాలో రాసుకొచ్చారు. ఏపీలోని రాజమండ్రికి చెందిన రాకీ అవెన్యూస్ అనే రియల్ ఎస్టేట్ సంస్థలో తమ కలలను సాకారం చేసుకోవడానికి సొంత ఇంటికోసం ప్రజలు దాదాపుగా 88 కోట్లు చెల్లించారు. కానీ సంస్థ బోర్డు తిప్పేసింది. ఈ సంస్థ వాణిజ్య ప్రకటనలో సుమ నటించారు. అంతేకాదు సుమ భర్త రాజీవ్ కనకాల కూడా ఈ సంస్థకు అధికారిక ప్రచారకర్త (బ్రాండ్ అంబాసిడర్) గా వ్యవహరించారట.

# సాయిపల్లవి ఇప్పుడెక్కడుందో తెలుసా..?



కెరీర్‌లో అతి తక్కువ టైంలోనే పాన్ ఇండియా ఇమేజ్ సంపాదించుకున్న కోలీవుడ్ భామల్లో ఒకరు సాయిపల్లవి శ్యామ్ సింగరాయ్ సినిమాతో హిందీలో కూడా ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్, ఫిదా సినిమాలతో అందరినీ మనసు దోచేసిన సాయిపల్లవి తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. నెట్టింట ఈ భామకున్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సాయిపల్లవి ఇప్పుడెక్కడుందో తెలుసా..? ఈ బ్యూటీ ముంబైకి వెళ్లింది. రాజ్ కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో శివకార్తికేయన్ నటిస్తోన్న తాజా చిత్రం అమరన్ దేశభక్తి నేపథ్యంలో సాగే ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తమిళంతోపాటు పలు ప్రధాన భాషల్లో అక్టోబర్ 31న విడుదలవుతుంది. ఈ నేపథ్యంలో అమరన్‌కు డబ్బింగ్ చెప్పడం మొదలుపెట్టింది. సాయిపల్లవి స్టూడియోలో ఉన్న స్టిల్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది.

అమరన్‌లో విశ్వరూపం ఫేం రాహుల్ బోస్ విలన్‌గా నటిస్తున్నాడు. శివకార్తికేయన్ రక్తపు మరకలతో కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో జాతీయ జెండా ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. అమరన్‌కు సంబంధించి కథానుగుణంగా కశ్మీర్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించింది. కశ్మీర్‌లో 75 రోజులపాటు అమరన్ లాంగ్ షెడ్యూల్ పూర్తి చేశారు. ఇప్పటికే ఎస్‌కే 21 కశ్మీర్ షూటింగ్ లొకేషన్‌లో సాయిపల్లవి, శివకార్తికేయన్ దిగిన ఫొటోలు నెటిజన్లను ఇంప్రెస్ చేస్తున్నాయి.

# ఊరిలో జాతర చూసినట్లుంది నిహారిక కొణిదెల



'ఈ కథ వినగానే తప్పకుండా సినిమా తీయాలని ఫిక్సైపోయా. అంత బాగా నచ్చింది. సిటీలో పుట్టి పెరిగిన నాకు పల్లెటూళ్లలో జరిగే జాతరలు ఎలా ఉంటాయో తెలియవు. కానీ దర్శకుడు యదువంశీ జాతర శోభను కళ్లకుకట్టినట్లుగా చూపించాడు' అని చెప్పింది నిహారిక కొణిదెల. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ పతాకాలపై నూతన తారాగణంతో ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా గురువారం నిహారిక కొణిదెల పాత్రికేయులతో

**పంచుకున్న విశేషాలు..**

పన్నెండేళ్లకు ఓసారి వచ్చే జాతర చుట్టూ ఈ కథ నడుస్తుంది. మూడు తరాలను ఆవిష్కరించే ఈ కథలో హృదయాన్ని కదిలించే భావోద్వేగాలుంటాయి. పదకొండు మంది అబ్బాయిలు అద్భుతమైన పర్‌ఫార్మెన్స్ కనబరిచారు. ప్రేక్షకులు వారి క్యారెక్టర్స్‌తో పర్సనల్‌గా కనెక్ట్ అవుతారు. వారితో కలిసి ప్రయాణం చేస్తారు. మా నాన్న ఏదైనా కథ విని నచ్చకపోతే వెంటనే లేచి వెళ్లిపోతారు. కానీ ఈ కథ విని ఆయన చాలా బాగుందని అన్నారు. అన్నావదినలకు కూడా ఈ సినిమా బాగా నచ్చింది. అన్నయ్య వరుణ్‌తేజ్ స్ట్రెయిట్ ఫార్వార్డ్‌గా తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంటాడు. ఈ సినిమా చూసి నన్ను అభినందించారు. సెన్సార్ వాళ్లకు కూడా ఈ సినిమా బాగా నచ్చింది. ఊళ్లలో పండగలు, జాతరలు, గొడవలు.. ఇలా ఏ విషయమైనా కుర్రాళ్లే ముందుంటారని దర్శకుడు వంశీ చెప్పారు. అందుకే ఆ టైటిల్‌ను పెట్టారు. అనుదీప్ ఇచ్చిన సంగీతం ఈ కథకు ప్రాణం పోసింది. ఇక నటనాపరంగా మంచి కాన్సెప్ట్‌లకు ప్రాధాన్యతనిస్తా. మిగతా అంశాల గురించి పెద్దగా పట్టించుకోను. చిన్న పాత్ర, చిన్న హీరో అని కూడా ఆలోచించను. కథ నచ్చితే నటిస్తా. కేవలం వారసత్వంతో ఇండస్ట్రీలో సక్సెస్ కాలేరు. ప్రతిభతో పాటు సినిమా అంటే ప్రేమ, కష్టపడే తత్వం ఉండాలి. అప్పుడే విజయాలు దక్కుతాయి.





# రణబీర్ కపూర్‌తో కలిసి నటించాలని ఉంది

టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లో డబుల్ ఇస్మార్ట్. ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. అయితే విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రమోషన్స్ పాల్గొంటుంది చిత్రయూనిట్. ఈ నేపథ్యంలోనే ముంబైలో ప్రమోషన్స్ నిర్వహించారు మేకర్స్. అయితే ఈ ప్రమోషన్స్‌లో బాలీవుడ్ మీడియా హీరో రామ్‌ని అడుగుతూ.. హిందీలో ఎవరితో చేయాలి అనుకుంటున్నారు అని అడుగగా.. తనకు రణబీర్ కపూర్ అంటే ఇష్టం అని తెలిపాడు. రణబీర్ నటన నచ్చుతుంది. సంజూ సినిమాలో రణబీర్ చేసిన సంజయ్ దత్ పాత్ర అంటే నాకు చాలా ఇష్టం టైం వచ్చినప్పుడు రణబీర్ కపూర్‌తో కలిసి నటించాలని ఉందని రామ్ పోతినేని తెలిపాడు. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం రీసెంట్‌గా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ సభ్యులు ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్‌ను అందించారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. 2 గంటల 42 నిమిషాలు అని సమాచారం. మరోవైపు ఈ సినిమా క్లైమాక్స్‌లో ఒక క్రేజీ సర్‌ప్రైజ్ ఉందని చిత్రబృందం తెలిపింది.


# డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తాం



రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రచారపర్వాన్ని వేగవంతం చేశారు. ఈ సినిమాలో బాలీవుడ్ అగ్ర నటుడు సంజయ్‌దత్ ప్రతినాయకుడైన బిగ్‌బుల్ పాత్రను పోషిస్తున్నారు. గురువారం ముంబయిలో జరిగిన కార్యక్రమంలో 'బిగ్‌బుల్' సాంగ్‌ను రిలీజ్ చేశారు. విలన్ పాత్రలను పవర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేయడంలో దర్శకుడు పూరి జగన్నాథ్ సిద్ధహస్తుడు. బిగ్‌బుల్ పాట సంజయ్‌దత్ క్యారెక్టర్‌ను ప్రజెంట్ చేస్తూ సాగుతుందని చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా సంజయ్‌దత్ మాట్లాడుతూ..పూరి జగన్నాథ్ తెలుగు సినిమా డైనమిక్స్‌ను మార్చారని, బిగ్‌బుల్‌గా సినిమాలో తన పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారని, డబుల్ ఇస్మార్ట్ ప్రేక్షకులకు కావాల్సినంత జోష్‌ను పంచుతుందని అన్నారు. డబుల్ మాస్, డబుల్ ఎనర్జీతో ప్రేక్షకులను అలరించేందుకు వస్తున్నామని హీరో రామ్ పోతినేని తెలిపారు. తాను సంజయ్‌దత్‌కి పెద్ద అభిమానినని, ఆయనతో వర్క్ చేయడం చాలా హ్యాపీగా ఉందని పూరి జగన్నాథ్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్.

# క్యూరియాసిటీ పెంచుతున్న కొత్త లుక్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్‌బాబు పుట్టినరోజును అభిమానులు ఘనంగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. కాగా బర్త్ డే సందర్భంగా మహేశ్‌బాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ సస్పెన్స్ లుక్ ఒకటి విడుదల చేసింది. మహేశ్ బాబు అగ్రెసివ్‌గా కనిపిస్తున్న ఈ స్టిల్ గుంటూరు కారంలోనిదంటూ ఫ్యాన్ తెగ చర్చించుకుంటున్నారు.త్రివిక్రమ్ శ్రీనివాస్ గుంటూరు కారం సినిమా కోసం డిఫరెంట్ స్క్రిప్టును సిద్ధం చేయడమే కాదు.. అందుకనుగుణంగా కొన్ని పోర్షన్లను కూడా చిత్రీకరించాడట. అయితే పలు కారణాల వల్ల ఆ సన్నివేశాలను తొలిగించారని.. అందులోనిదే ఈ స్టిల్ అని చర్చ నడుస్తోంది. గుంటూరు కారం ప్రమోషన్స్‌లోనే ఈ పోస్టర్ విడుదల చేస్తే బాగుండేది అని కొందరు అభిమానులు అభిప్రాయపడుతున్నారు. తాజా స్టిల్ గుంటూరు కారం ఫస్ట్ లుక్‌ను డామినేట్ చేసేలా ఉండటం వల్లే సస్పెన్స్ లుక్‌ను సీక్రెట్‌గా ఉంచారని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి కారణాల సంగతి ఎలా ఉన్నా ఈ కొత్త లుక్ మాత్రం అభిమానులను థ్రిల్ అందిస్తోంది. ప్రస్తుతం మురారి 4 వెర్షన్ రీరిలీజ్‌ను థియేటర్లలో ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు ఫ్యాన్స్. ఇక మరోవైపు ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా అని ఎదురు చూస్తున్నారు.



# ఈ కథ నా కోసమే రాసినట్టు అనిపించింది

తాప్సీ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన చిత్రం 'హసీన్ దిల్‌రుబా'. 2021లో ఓటీటీలో విడులైన ఈ సినిమాను ప్రేక్షకులు బాగా ఆదరించారు. ఇప్పుడీ సినిమాకు కొనసాగింపుగా 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' రానుంది. ఈ శుక్రవారం సినిమా విడుదల కానుండటంతో తాప్సీ ప్రమోషన్‌లో పాల్గొన్నది. ఈ సినిమా గురించి, తన పాత్ర గురించి ఆమె మీడియాతో ఆసక్తికరమైన విషయాలు చెప్పింది. తానొక భిన్నమైన కథతో సినిమా చేయాలనుకుంటున్నానని దర్శకురాలు కనికా ధిల్లాన్ చెప్పారు. ఆ కథ నాకు చెబుతారా? అనడిగాను. సమయం చూసి చెబుతానని అన్నారామె. ఆ సమయంలో వేరే సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నా. ఆ షూట్ పూర్తయ్యే సరికి, కనికా ధిల్లాన్ సినిమా పట్టాలెక్కనున్నట్టు వార్తలు వచ్చాయి. దాంతో ఆ కథపై ఆశ వదులుకున్నా. అయితే.. ఓ రోజు నాకు కనికా నుంచి ఫోన్ వచ్చింది. 'ఎందుకు? ఏమిటి? అని ప్రశ్నించొద్దు. స్క్రిప్ట్ నెరేట్ చేస్తాను.. ఆఫీస్‌కి రా' అన్నారు. వెళ్లి విన్నాను. ఈ కథ నా కోసమే రాసినట్టు అనిపించింది. వెంటనే ఒప్పేసుకున్నా. ఇప్పుడు ఆ కథకు సీక్వెల్ చేయడం, అందులోనూ నేనే హీరోయిన్ కావడం చెప్పలేనంత ఆనందంగా ఉంది. మాతృకను మరిపించేలా సీక్వెల్ ఉంటుంది' అని తెలిపింది తాప్సీ పన్ను.



# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

### విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.
ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్‌ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండి ఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి
వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# మళ్ళీ బండినే రంగంలోకి దించండి





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- బీజేపిలో అజాతశత్రువు బండి ఒక్కడే!
- తెలంగాణ బిజేపికి బండి ఊపిరి!
- తెలంగాణలో బిజేపి పుంజుకోవడంలో బండి పాత్ర కీలకం.
- జోడు పదవులైనా నిర్వహించగల సమర్థుడు.
- అటు మంత్రిగా వుంటూనే, బిజేపి అధ్యక్ష పదవి కోరుతున్న అభిమానులు.
- బీజేపిలో నిత్యం ప్రజల్లో వుండే ఏకైక నాయకుడు.
- మోడీ, అమిత్ షా లంటే బండికి విపరీతమైన అభిమానం.
- ఆ ప్రేమ అందరిలో కలిగించారు.
- బీజేపి బలం అనూహ్యంగా పెంచారు.
- బీఆర్ఎస్ ను ఒక దశలో ఉతికి ఆరేశారు.
- బీఆర్ఎస్‌పై తెలంగాణ ప్రజలలో వ్యతిరేకత పెంచారు.
- మూడేళ్లపాటు బీఆర్ఎస్‌పై నిరంతరం పోరాటం చేశారు.
- ఉప ఎన్నికలలో బీజేపిని గెలిపించి ఊపు తెచ్చారు.
- కాలం గతి తప్పినా బండి బీజేపిని దారిలో పెట్టారు.
- ఏక కాలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఎదుర్కొన్నాడు.
- పాదయాత్ర ద్వారా బీజేపిని ప్రజల్లోకి తీసుకెళ్లాడు.
- ప్రజా సంగ్రామ యాత్రతో అటు చైతన్యం తీసుకొచ్చాడు.
- ఇటు బీజేపిపై ప్రజల్లో అభిమానం పెంచాడు
- తెలంగాణలో మరింత బలమైన పునాదులకు మార్గం వేశాడు.
- కేంద్ర మంత్రిగా తెలంగాణ అభివృద్ధికి పాటు పడుతున్నాడు.
- తెలంగాణలో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.
- బీజేపి శ్రేణులు శనివారం ఎప్పుడు వస్తుందా! బండన్న ఎప్పుడు వస్తాడా! అని ఎదురుచూసేంత ప్రేమ సంపాదించుకున్నాడు.





హైదరాబాద్, నేటిధాత్రి : తెలంగాణలోని బిజేపి సమాజం మొత్తం ఒక వ్యక్తి గురించి ఎదురుచూస్తోంది. అంతే కాదు తెలంగాణ ప్రజలు ఆ నాయకుడుంటే చాలు అనుకుంటున్న ఏకైక నాయకుడు బండి సంజయ్. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ ప్రజల్లో అంతగా అభిమానాన్ని పెంచుకున్నారు. ఏ పార్టీలోనైనా బండి సంజయ్ నాయకుడు వుంటే బాగుండు అన్నంతగా ఆయన తన నాయకత్వ పటిమను చూపించారు. 2019 ఎన్నికల దాకా ఆయన ఎవరో తెలంగాణ మొత్తం సమాజానికి పూర్తిగా తెలియదు. కాని కరీంనగర్ జిల్లా ప్రజలకు బాగా సుపరిచితుడు. బిజేపిలోని ముఖ్యమైన నాయకులుందరికీ తెలుసు. కాని 2018 శాసనసభ ఎన్నికల ద్వారా బండి సంజయ్ అంటే ఎవరూ? అన్నది తెలిసిపోయింది. ఆయన నాయత్వం గొప్పదనం అందరికీ తెలిసింది. కరీంనగర్ ప్రజలకు ఆయన ప్రేమ తెలుసు. ఆయన పోరాట పటిమ తెలుసు. హిందూ సమాజానికి ఆయన చేసిన సేవ తెలుసు. మొత్తం హైందవ రక్షణ కోసం ఆయన దూకుడు తెలుసు. తనను అభిమానించే వారికోసం ఎలా నిలబడతాడన్నది తెలుసు. తన వారికి కోసం ఎంత దూరమైనా వెళ్తాడన్నది కూడా తెలుసు. అలాంటి బండి సంజయ్ 2018 శాసన సభ ఎన్నికల్లో ఓటమిని కరీంనగర్ ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. తెలంగాణలోని బిజేపి శ్రేణులన్నీ ఉద్వేగం ఆపుకోలేకపోయాయి. ఒక రకంగా చెప్పాలంటే బండి సంజయ్ నాయకత్వం అంటే ప్రజలకు ఎంత ఇష్టమే ఆ ఎన్నికల ద్వారానే బిజేపి అధిష్టానానికి కూడా తెలిసిపోయింది. ఇక అక్కడి నుంచి బండి సంజయ్ గ్రాప్ ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగసింది. తెలంగాణ సమాజమంతా బండి సంజయ్ నాయకత్వం కావాలని కోరుకున్నది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా గెలవడంతోనే తెలంగాణ బిజేపికి ఒక ఊపిరి వచ్చిందని చెప్పడంలో సందేహం లేదు. ఎందుకంటే ఒకప్పుడు బిజేపి అంటే కేవలం తెలుగుదేశం పార్టీ ఆకు చాటు పిందె అన్నట్లు వుండేది. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశంతో పొత్తు పెట్టుకుంటే తప్ప బిజేపికి మనుగడ లేదన్నట్టుగా వుండేది. 2014 ఎన్నికల్లో కూడా బిజేపి తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకొని ఎన్నికలకు వెళ్లింది. అనూహ్యంగా ఆ ఎన్నికల్లో 5గురు శాసనసభ్యులు గెలిచారు. అంటే ఇక ఎప్పటికైనా బిజేపి తెలుగుదేశం చాటు పార్టీయే అన్న ముద్ర మరింత బలపడిపోయింది. 1999 నుంచి 2004 దాకా దేశంలో ఐదు సంవత్సరాల పాటు బిజేపి కేంద్రంలో అధికారంలో వున్నా, దక్షిణాదిన ఆ పార్టీ బలమైన పునాదులు వేసుకోలేకపోయింది. అలాగే ఉమ్మడి రాష్ట్రంలోనూ బిజేపి ఎదగలేకపోయింది. కాకపోతే తెలంగాణలో మొదటి నుంచి బిజేపి బలంగానే ఓటు బ్యాంకుగా మల్చేందుకు ఏ నాయకుడు కృషి చేయలేదు.

ఎనభైవయ దశకంలో కూడా తెలంగాణలో బలమైన నాయకులు వుండేవారు. కాని ఉమ్మడి రాష్ట్ర నాయకత్వ ప్రభావం మూలంగా వాళ్లంతా ఎదగలేకపోయారు. కాని రాష్ట్రం వచ్చిన తర్వాత బిజేపికి ప్రత్యేక విభాగం ఏర్పడడంలో నాయకత్వాలు తెరమీదకు వచ్చాయి. 2018 ఎన్నికల్లో బిజేపి ఒక్కసారిగా డీలా పడిపోయింది. ఆ ఎన్నికల్లో తెలుగుదేశంతో కలిసి పోటీ చేయలేకపోయింది. ఒంటరి పోరు మూలంగా ఓడిపోయామన్న భావన చాలా మందిలో కలిగింది. మూడు నెలల తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నాలుగు పార్లమెంటు స్థానాలు గెల్చుకోవడంతో తెలంగాణ ప్రజల దృష్టి ఒక్కసారిగా బిజేపి పడింది. బిజేపి పుంజుకోవాలని తెలంగాణ సమాజం కూడా కోరుకున్నది. ఆ సమయంలో రాష్ట్ర అధ్యక్షుడుగా వున్న కిషన్‌రెడ్డి ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిపోయి, పార్లమెంటు ఎన్నికల్లో గెలిచారు. కేంద్ర సహాయ మంత్రి అయ్యారు. రాష్ట్ర పగ్గాలు ఇతర నాయకులకు అప్పగించాల్సిన సమయం వచ్చింది. ఆ తరుణమే బండి సంజయ్‌ను తెలంగాణ బిజేపికి కొత్త నాయకత్వం పరిచయం చేసింది. బిజేపికి కొత్త ఆశలు చిగురించేలా చేసింది. తెలంగాణలో బిజేపికి కొత్త ఊపిరి అందించినట్లైంది. ఇక అక్కడితో మొదలైన బండి సంజయ్ రాజకీయంగా వేటలాగా సాగింది. ఒక్క మాటలో చెప్పాలంటే కేసిఆర్‌కు కంటి మీద కునుకులేకుండా చేశారు. మూడున్నరేళ్లపాటు కేసిఆర్‌కుఊపిరి సలపకుండా చేసిన నాయకుడు బండి సంజయ్. అప్పటికి తెలంగాణలో కాంగ్రెస్ పూర్తిగా చతికిలకపడిపోయి వుంది. ఆపార్టీ కోలుకుంటుందన్న నమ్మకం లేకుండా వుంది. ఆ పార్టీని గట్టెక్కించే నాయకుడు లేడు. ఇక తెలంగాణ భవిష్యత్తు బిజేపే అన్నంతగా బిజేపికి జవసత్వాలు కల్పించిన నాయకుడు బండి సంజయ్. బండి సంజయ్‌కు బిజేపి రాష్ట్ర పగ్గాలు అప్పగించిన సమయంలో చాలా మంది పెదవి విరిచారు. అసలు బండి సంజయ్‌కి ఏం తెలుసు? రాష్ట్ర రాజకీయాల మీద ఆయనకు పట్టుందా? అన్న ప్రశ్నలు వినిపించాయి. హైదరాబాద్ కేంద్రంగా రాజకీయాలు చేసి, ఉద్యమ నాయకుడిగా గుర్తింపు వున్న రఘునందన్ నేనే బిజేపి అధ్యక్షుడిని అని చెప్పుకున్న సందర్భం కూడా వుంది. కాని బిజేపి జాతీయ నాయకత్వం బండి సంజయ్‌ను ప్రకటించడంతో చూద్దాం..అని పెదవి విరిచిన నాయకులు సైతం తర్వాత కొద్ది కాలంలోనే అబ్బుర పడిపోయారు.

బండిని ఎదుర్కొవడం మన వల్ల కాదన్న స్థాయికి తీసుకెళ్లారు. ఇక పార్టీలో బండిదే భవిష్యత్తు అన్నంతగా నాయకులంతా సైలెంటు అయ్యారు. ఇదే సమయంలో దుబ్బాక ఉప ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో రఘునందన్ గెలుపు కోసం బండి సంజయ్ పడిన తపన. పోషించని పాత్ర. బిజేపి శ్రేణులను ఆయన కదలించిన విధానం అందర్నీ ఆకర్షించింది. దాంతో బిఆర్ఎస్ విజయాల పరంపరకు మొదటిసారి బ్రేక్ పడింది. కేసిఆర్‌ను ఉలిక్కిపడేలా చేసింది. ఆ తర్వాత వచ్చిన హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేసుకొని బరిలోకి దిగిన బండి సంజయ్ చెలరేగిపోయారు. అడుగడుగునా బిజేపి జెండాలు ఎగురవేశారు. హైదరాబాద్ మొత్తం కాషాయమయం చేశారు. ప్రతి గల్లీని తిరిగారు. రోడ్‌షోలతో పెద్దఎత్తున ప్రజల దృష్టిని మళ్లించగలిగారు. అంతకు ముందు జాతీయ స్థాయి నాయకులు హైదరాబాద్ రావడం చాల తక్కువ. ప్రదాన మంత్రులు కూడా పెద్దగా వచ్చేవారు కూడా కాదు. 2014 నుంచి 2019 వరకు ప్రధాని మోడీ కూడా ఒకటి రెండుసార్లు మాత్రమే వచ్చారు. ఒక బండి సంజయ్ రాష్ట్ర పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రధాని అనేక సార్లు తెలంగాణకు వచ్చారు. అనేక అభివృద్ధి కార్యాక్రమాలలో పాల్గొన్నారు. అనేక సార్లు పార్టీ సభలకు హజరై తెలంగాణలో బిజేపి బలోపేతాన్ని ప్రోత్సహించారు. అడుగడుగునా బండి సంజయ్ నాయత్వాన్ని అభినందిస్తూ వచ్చారు. ఆ మూడున్న సంవత్సరాల పాటు జాతీయస్థాయి నాయకులను రాష్ట్రానికి తీసుకొచ్చి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. ఒక వైపు ఆయన స్వయంగా చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రతోపాటు, అనేక సభలు, సమావేశాలు నిర్వహించారు. వాటికి జాతీయ నాయకులను పెద్దఎత్తున ఆహ్వానించేవారు. పైగా వివిధ రాష్ట్రాలలో వున్న ఆ పార్టీ ముఖ్యమంత్రులు, ఇతర మంత్రులను కూడా రాష్ట్రానికి తీసుకొచ్చేవారు. బిజేపికి ప్రచార అస్త్రంగా వాడుకున్నారు. దాంతో బిజేపి జాతీయ నాయకులు తెలంగాణకు రావడానికి ఎంతో సుముఖత వ్యక్తం చేసేవారని చెబుతుంటారు. ఇలా పార్టీని తనదైన శైలిలో బలోపేతం చేసి, బండి సంజయ్ అనేక విజయాలు అందించారు. యువతను పెద్దఎత్తున బిజేపి వైపు ఆకర్షితులయ్యేలా చేశారు. బండి సంజయ్ వ్యాఖ్యలు పదే పదే వివాదాస్పదం చేసి, రాజకీయంగా ఆయనను ఎదుర్కొనలేక నైతికంగా దెబ్బతీయాలని చూశారు. కాని ఎక్కడా తగ్గలేదు. ఆయన నమ్మిన సిద్దాంతాన్ని వదులుకోలేదు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా, తెలంగాణలో బిజేపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగారు. కాకపోతే కొన్ని అనివార్య కారణాలు ఒక్క అడుగు వెనక్కి లాగాయి. కాని ఇప్పుడు ఆయన కేంద్ర మంత్రిగా వున్నప్పకీ ఆయనకే మళ్లీ బిజేపి పగ్గాలు అప్పగిస్తే ఈసారి పార్టీని విజయ తీరాలకు చేర్చుతాడన్న విశ్వాసం అందరిలోనూ వుంది. అయితే ఆయన మంత్రి పదవిలో కొనసాగుతూనే పార్టీ పగ్గాలు చేపడితేనే పార్టీకి బాగుంటుందని అంటున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా వుంటూ ఆయన పార్టీ శ్రేణులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తూ పార్టీని రక్షించుకునే అవకాశం వుంటుంది.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999